# జి.పి.ఎల్. .. 1..2...3....




**ఫ్రీసాఫ్ట్‌వేర్.... ఈమధ్యకాలంలో చాలాఎక్కువగా వినిపిస్తున్నదీ, మనందరికీ సుపరిచితమైనదీనూ. ఈ కోవకు చెందిన సాఫ్ట్‌వేర్లు రమారమి 22,000పైనే వున్నాయి. వాటి తయారీకి ప్రపంచవ్యాప్తంగా 20,000,000 మందికిపైగా వలంటీర్లు పనిచేస్తున్నారు. వీరందరూ కలిసి ఒక చోటకు చేరి పనిచేసే స్థలం ఒక ఆఫీస్ బిల్డింగో, హైటెక్ సిటీనో కాకపోయినా, వీరందరూ కలిసి పనిచేస్తున్న చోటును ముద్దుగా 'వర్చువల్ స్పేస్' అంటున్నారు. ఈ స్పేస్ మరేదోకాదు, ఇంటర్నెట్టే..!" రకరకాల అవసరాలను తీర్చే సాఫ్ట్‌వేర్ల తయారీకోసం వాటి కనుగుణమైన కమ్యూనిటీలను తయారుచేసి, వాటిలో పనిచేస్తున్నారు. మనం నిత్యం ఇంటర్నెట్‌లోకెళ్ళి ఏదో ఒక వెబ్‌సైట్‌ని దర్శిస్తుంటాం. ఈ ఇంటర్నెట్ సర్వర్‌లో 85%పైబడినవి సాఫ్ట్‌వేర్ సర్వర్లే. ప్రాంతీయ భాషల్లో తర్జుమా చేయబడి, కేంద్రప్రభుత్వంచే విడుదల చేయబడ్డవి కూడా ఈ కోవకి చెందినవే. ఓపెన్‌ఆఫీస్, ఫైర్‌ఫాక్స్, థండర్‌బర్డ్ వంటి సాఫ్ట్‌వేర్లు త్వరితగతిన వాడకంలోకొస్తున్నాయి. ఫైర్‌ఫాక్స్ అయితే నెలకు 34% మంది కొత్త వినియోగదారులను ఆకట్టుకుంటుంది. ఆఘమేఘాల మీద మనకు సమాచారాన్ని, వెబ్‌సైట్లను వెతికిపెట్టే అత్యాధునిక సెర్చ్ ఇంజన్ గూగుల్, తన వినియోగదారులకు సేవలందించటానికి వినియోగిస్తున్నది. "ఇందుగలదందులేదను సందేహం వలదు. ఎందెందు వెతికినా అందందే కలదు ఫ్రీసాఫ్ట్‌వేర్ అన్న రీతిలో సూక్తిని మార్చుకోవచ్చేమో! ఇంతటి ప్రజాదరణ చూరగొన్న ఈ సాఫ్ట్‌వేర్‌ను నడిపిస్తున్న లైసెన్సింగ్ విధానం గురించి తెలుసుకోవడం సముచితంగా వుంటుంది.**

ప్రత్యక్షంగానో పరోక్షంగానో మనం ఫ్రీసాఫ్ట్‌వేర్‌ను వాడుతూనే వుంటాము. ఈ ఫ్రీసాఫ్ట్‌వేర్ వాడకం రోజురోజుకూ పెరుగుతోంది. దీని వాడకం వల్ల మనకు ఇతర సాఫ్ట్‌వేర్లలోలేని ఎన్నో హక్కులు లభిస్తాయి. ఫ్రీసాఫ్ట్‌వేర్ ప్రధానంగా గ్నూ జి.పి.ఎల్. అనే లైసెన్స్ నిబంధనల ప్రకారం లభిస్తుంది. గ్నూ జి.పి.ఎల్. మనకు ఇచ్చే హక్కులను తెలుసుకోవటం లాభదాయకంగా వుంటుంది. ఉదాహరణకు మీరు ఫ్రీసాఫ్ట్‌వేర్‌ను ఎవరికైనా చట్టబద్ధంగా కాపీలు చేసి అమ్మవచ్చు. పైగా మీ సాఫ్ట్‌వేర్‌ను ఫ్రీసాఫ్ట్‌వేర్‌గా విడుదల చేయాలని నిర్ణయించినప్పుడు గ్నూ జి.పి.ఎల్. ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. మీరు గ్నూ జి.పి.ఎల్. సాఫ్ట్‌వేర్ వాడినప్పుడు కానీ, ఇతరులకు పంచినప్పుడుకానీ, దీని ఆధారంగా మీరొక సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసినట్లయితే కొన్ని నిబంధనలకు కట్టుబడి వుండాలి.

ఒక సాఫ్ట్‌వేర్ సృష్టికర్త మనకు తను తయారుచేసిన సాఫ్ట్‌వేర్‌ను అమ్మినప్పుడు కానీ, ఉచితంగా ఇచ్చినప్పుడు కానీ ఆ సాఫ్ట్‌వేర్ యొక్క వాడకం ఒక ఒప్పందానికి లోబడి వుంటుంది. దీనినే లైసెన్స్ అంటారు. సాఫ్ట్‌వేర్‌ను ఎటువంటి ప్రయోజనాలకు వాడవచ్చు? ఇతరులకు కాపీలు తయారుచేసి ఇవ్వవచ్చా లేదా? సాఫ్ట్‌వేర్‌ను మార్చటానికి హక్కులు వున్నాయా లేదా అనే వాటిని మనకు చెప్తుంది. గ్నూ జనరల్ పబ్లిక్ లైసెన్స్ (గ్నూ జి.పి.ఎల్.) కూడా ఒక సాఫ్ట్‌వేర్ లైసెన్సే. దీనిని ఫ్రీసాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ వారు రూపొందించారు. దీని రెండవ సంచికను 1991లో విడుదల చేశారు. అదే ప్రస్తుతం ఎక్కువగా వాడుకలో వుంది.

ఫ్రీసాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ వారి సిద్ధాంతాలను అమలు చేయడానికి వారు గ్నూ జనరల్ పబ్లిక్ లైసెన్స్‌ను రూపొందించారు. ఒక సాఫ్ట్‌వేర్‌ను ఫ్రీసాఫ్ట్‌వేర్ అని అనాలంటే దానికి కొన్ని గుణాలుండాలి.

- వినియోగదారులు ఆ సాఫ్ట్‌వేర్‌ను ఎటువంటి పనికైనా వాడవచ్చు.
- ఆ సాఫ్ట్‌వేర్‌లో ఎటువంటి మార్పులైనా చేయవచ్చు. (దీనికి సోర్స్ కోడ్ అవసరం)
- ఇతరులకు కాపీలు చేసి పంచవచ్చు.
- ఆ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి, ఆ మార్పులను ఇతరులకు కాపీలుచేసి పంచవచ్చు.

ఈ హక్కులన్నింటినీ కలిగియున్న ఒక సాఫ్ట్‌వేర్‌ను వినియోగదారులకు అందించడాన్నే ఫ్రీసాఫ్ట్‌వేర్ అనవచ్చు. దీనికి అనుగుణంగానే గ్నూ జి.పి.ఎల్.లోని వాక్యాలు రచించబడ్డాయి. కాబట్టి గ్నూ జి.పి.ఎల్. నిబంధనల ప్రకారం మీకు లభించిన సాఫ్ట్‌వేర్‌ను మీరు ఎటువంటి పనికైనా ఉపయోగించవచ్చు. ఎటువంటి మార్పులనైనా చేయవచ్చు, లేదా ఇతరులతో పంచుకోవచ్చు. మీరు ఇవన్నీ చేయటానికి కాను మీకు సోర్స్‌కోడ్ కావలసి వుంటుంది. ఈ సోర్స్‌కోడ్‌ను అందించవలసిన బాధ్యత మీకు సాఫ్ట్‌వేర్ ఇచ్చినవారిపై వుంటుంది. అలాగే మీరు అదే సాఫ్ట్‌వేర్‌ను ఇతరులకు పంచినప్పుడు, వారికి కూడా సోర్స్‌కోడ్‌ను ఇవ్వాల్సిన అవసరం వుంది. మీరు కనుక ఏమైనా మార్పులు చేస్తే ఆ మార్పులను కూడా గ్నూ జి.పి.ఎల్. నిబంధనల ప్రకారం ఇతరులకు ఇవ్వాల్సివుంటుంది.

మీరు తయారుచేసిన సాఫ్ట్‌వేర్ కాపీ హక్కులు తీసుకోవటం ఎలా? ఆపై దానిని గ్నూ జి.పి.ఎల్. లైసెన్స్ నిబంధనల ప్రకారం ఇతరులకు అమ్మటం లేదా ఉచితంగా ఇవ్వటం ఎలా?– ఇది చాలా సులువైనపని. మీరు తయారుచేసిన సాఫ్ట్‌వేర్‌పై మీకు ప్రచురణ హక్కులు వున్నట్లే. దీనికై ఎవరినీ మీరు సంప్రదించనక్కర్లేదు. ఎక్కడా మీరు దాకలు చేయనక్కర్లేదు. ఆ ప్రచురణ హక్కులను ఎవరికైనా బదిలీ చేసే వరకు ఆ హక్కులు మీకే వుంటాయి. ఒక సాఫ్ట్‌వేర్ యొక్క ప్రచురణ హక్కులు మీ వద్ద వున్నాయంటే, దాని అర్థం మీరు ఆ సాఫ్ట్‌వేర్‌ను ఏ లైసెన్స్‌పైనైనా విడుదల చేయవచ్చు. అదేవిధంగా లైసెన్స్ నిబంధనల ప్రకారం సాఫ్ట్‌వేర్‌ను విడుదల చేయాలంటే, మీరు మీ సాఫ్ట్‌వేర్ వినియోగదారులకు లైసెన్స్‌లోని నిబంధనలన్నిటితో కూడిన లైసెన్స్ పత్రాన్ని మీ సాఫ్ట్‌వేర్‌తోపాటు ఇస్తే సరిపోతుంది. వినియోగదారులు సాఫ్ట్‌వేర్‌ను వాడేముందు లైసెన్స్‌లోని నిబందనలను చదివి సమ్మతమైతేనే సాఫ్ట్‌వేర్‌ను వాడటం కొనసాగిస్తారు. ఆ నిబంధనలు వారు నిరాకరిస్తే వారు ఆ సాఫ్ట్‌వేర్ వాడటానికి అర్హులుకారు.

మీరు చేసిన మార్పులను కూడా గ్నూ జి.పి.ఎల్. లైసెన్స్ నిబంధనలతోనే విడుదల చేయాలనేది ముఖ్యమైన నిబంధన. ఈ నిబంధనతోపాటు, పైన పేర్కొన్న విధంగా హక్కులను ఇచ్చే ఫ్రీసాఫ్ట్‌వేర్ లైసెన్స్‌ను కాపీలెఫ్ట్ లైసెన్స్ అంటారు. ఈ నిబంధనలేకపోతే అందరూ, ఫ్రీసాఫ్ట్‌వేర్‌ను వాడుకొని, లాభపడి, తిరిగి అందరికీ వారు చేసిన మార్పులను ఇవ్వరు. ఇలా జరిగివుంటే ఫ్రీసాఫ్ట్‌వేర్ ఈనాడు ఈస్థితికి వచ్చేదికాదు. కానీ ఈ నిబంధనలేని ఫ్రీసాఫ్ట్‌వేర్ లైసెన్స్‌లు కూడా వున్నాయి. పైగా గ్నూ లైసెన్స్ జనరల్ పబ్లిక్ లైసెన్స్ (గ్నూ ఎల్.జి.పి.ఎల్.) అనే లైసెన్స్ కూడా వుంది. దీనితో విడుదల చేసిన ఒక సాఫ్ట్‌వేర్ వాడుకొని ఇతరులు కూడా సొంతగా సాఫ్ట్‌వేర్‌ను తయారుచేయవచ్చు. కానీ ఆ కొత్తను సాఫ్ట్‌వేర్‌ను ఏ లైసెన్స్‌లోనైనా విడుదల చేయవచ్చు. గ్నూ ఎల్.జి.పి.ఎల్. సాఫ్ట్‌వేర్ చేసిన మార్పులను మాత్రం గ్నూ ఎల్.జి.పి.ఎల్.లోనే విడుదల చెయ్యాలి. గ్నూ జి.పి.ఎల్. మూడవ సంచిక రానున్నది. దీనికిగానూ అందరి వద్దనుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నారు. ప్రపంచవ్యాపితంగా అందరూ దీని రచనలో పాలుపంచుకుంటున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నాల్గవ అంతర్జాతీయ సమావేశం బెంగుళూరులో ఈ నెల 23-24 తేదీల్లో జరగనున్నది. కంప్యూటర్ రంగంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా గ్నూ జి.పి.ఎల్. మూడవ సంచికలో మార్పులు, చేర్పులు చేస్తున్నారు. పేటెంట్లకు వ్యతిరేకంగా, ఇతర లైసెన్స్‌లకు అనుకూలంగా, డి.ఆర్.ఎం.కు వ్యతిరేకంగా, దుర్వినియోగాలను అరికట్టేలా దీనిలో మార్పులు చేస్తున్నారు. ఈ ప్రక్రియలో మీరు కూడా పాలుపంచుకోవచ్చు. దీనికై ఫ్రీసాఫ్ట్‌వేర్ ఫౌండేషన్ వారి వెబ్‌సైట్‌ను దర్శించండి.

**– సునీల్ మోహన్**

# యాద్గిరి కేబుల్ టీవీ

## 24 అవర్స్ లైవ్

ఇప్పుడు ఊళ్లో వాళ్లందరూ పంచాయితి ఎన్నికలతో యమబిజీగా ఉన్నరు. తనవైపు ప్రచారం చేసేందుకు యాద్గిర్ని ఊరికి రమ్మన్నడు ఆళ్ల బాబాయ్. ఆయన ఈ సారి సర్పంచిగ పోటీ చేస్తుండు. బాబాయి తరుపున ప్రచారానికి పల్లెబాట బట్టిండు యాద్గిరి. ప్రచారం కాస్త కొత్తగ చెయ్యాలని యాద్గిరిగాని ఐడియా. గదే ఆలోచించుకుంటూ ఊళ్లో బస్సు దిగిండు. సంకలో సంచీ సర్దుకుంటూ ఇంటి బాట బట్టిండు.

కొంచెం దాహంగా ఉంటేను అటువైపు చూసిండు. ఓ చేదుడు బావి. అక్కడ కొందరు ఆడోళ్లు బావిలో నీళ్ళు చేదుతుండ్రు. వాళ్ల దగ్గరకెళ్లి మంచినీళ్లడిగిండు. ఒకావిడ బిందెతో నీళ్లు వంచింది. యాద్గిరి వంగి దోసిటితో నీళ్లు తాగుతుండు. వంటి నుండి పొగలు... నీళ్లు తాగుతుంటే కళ్లలో మంటలు... అవి తాగి పైకి చూస్తూ... "వా...! ఏం పెట్టావురా ఈ నీళ్లలో... తాగితేనే పోలియో వచ్చేలా ఉంది" అన్నడు. "ఈ నీళ్లలోనా ఫ్లోరినండీ, ఇంతకీ ఎవలు బాబు నువ్వు" అని అడిగిందొకావిడ. సర్పంచిగ పోటీ చేస్తుండుగద వెంకన్న ఆయన అన్న కొడుకునని చెప్పిండు యాద్గిరి. "మీరైనా గెలిస్తే ఈ నీళ్ల బాధ తప్పియ్యండి బాబు" అందామె.

బాబాయిని ఎలాగైనా గెలిపించి ఊళ్లో ఫ్లోరిన్ సమస్యను రూపుమాపాలనుకుండు యాద్గిరి. ప్రచారం గురించి ఆలోచన మొదలెట్టిండు. అప్పుడో అద్భుతమైన ఐడియా తట్టింది. ఆ ఊళ్లో దాదాపు అన్ని ఇళ్లలోనూ టీవీలున్నయ్. యాద్గిరి గాని బాబాయి కేబుల్ టీవీ నడుపుతుంటడు. ఆ ఊరి ఆడోళ్లు టీవీల ముందు నుండి లేవరు. పొద్దస్తమానం అలా చూస్తానే ఉంటరు. ఈ పాయింట్‌ని క్యాష్... కాదు ఓట్లు చేసుకోవాలనుకుండు యాద్గిరి. వెంటనే పట్నానికి పోయి ఓ సిసి కెమెరా కొనుక్కొచ్చిండు. ఊళ్లో పోలియో బాధితులనందరినీ వీడియో తీసిండు. ఈ సమస్య పోవాలంటే ఎంకన్నకే ఓటెయ్యండంటూ టీవీలో ప్రకటనలిచ్చిండు. ఇంగ వెంకన్న ఎంట 24 గంటలూ కెమెరానే. అన్న అడుగేస్తే లైవ్... అడుగు తీస్తే లైవ్... ఇట్ల 24 గంటలూ ఆళ్ల బాబాయినే టీవీలో సూపిచ్చిండు యాద్గిరి.

### సైబర్ సయ్యాట

ఇదంతా ఎంకన్న ఎక్స్‌పార్టీలకు నచ్చలే. వాళ్లకింగ గెల్వమని అర్థమైంది. వాళ్లు వాళ్లు మాత్రం తక్కువ తిన్నరా, ఎలాగైనా గెల్వాలని పట్టు బట్టిండ్రు. పట్నం నుండి లోడ్లకు లోడ్లు మందు దింపిండ్రు. ఓటుకు వంద లెక్కన ఇంటింటికి తిరిగి డబ్బులు గూడా పంచుడు మొదలెట్టిండ్రు. యాద్గిరి ఊకుంటడా? ఊరంతా సిసి కెమెరాలు బెట్టి మొత్తం లైవ్ టెలికాస్ట్ చేసిండు. ఇదంతా బయట పడేసారికి ఆడోళ్లంత ఏకమైండ్రు. యాద్గిరిగాని బాబాయినే గెలిపిద్దామని డిసైడైండ్రు. ఎక్స్‌పార్టీలేమో యాద్గిరి గాని మీద పీకల్దాక కోపం పెంచుకుండ్రు. ఓ సారి వాళ్లకు యాద్గిరి ఒంటరిగ దొరికిండు. ఇంకేముందు కెమెరాలు మొత్తం పగులగొట్టిండ్రు. యాద్గిరి గాని బొక్కలు మొత్తం చురచుర చేసిండ్రు.

**– బీరెడ్డి నగేష్**



# సంథింగ్ సంథింగ్




- మన శరీరంలో గట్టి కండరం నాలుక
- కోకాకోలా మొదటిగా ఆకుపచ్చ
- యునైటెడ్ స్టేట్స్‌లో అందరికి రెండేసి క్రెడిట్ కార్డు ఉన్నాయి.
- ప్రపంచంలో అత్యంత వాడుక పేరు "మెహమ్మద్"
- కీబోర్డుపై ఒకే వరుసలోని అక్షరాల నుంచి తయారు చేయగల పెద్ద పదం "టైప్ రైటర్".




- ఆడవారు, మగవారి కంటే రెండు వంతులు ఎక్కువ కనురెప్పలు కొడతారు.
- మీ శ్వాసను ఆపుకొని మీరు చనిపోలేరు.
- మీ మోచేతిని మీరు ముద్దాడగలరా? చేసి చూడండి .



- మీరు తుమ్మగానే "చిరంజీవ" అని ఆశీర్వదిస్తారు. మర్మమేంటో తెలుసా! మీ గుండె ఒక మిల్లీసెకండ్ పాటు ఆగి మళ్ళీ పనిచేస్తుంది.



- వరాహ వీరులు (పందులు) మెడె పైకెత్తి ఆకాశాన్ని యచూడలేవు తెలుసా!
- . మీరు మరీ గట్టిగా తమ్మితే, మీ ఛాతి ఎముకలు విరగగలవు, అదే తుమ్మును ఆపితే రక్తకణాలు మీ తలలోగాని లేక మెడలోగాని పగిలి మరణం సంభవిస్తుంది.



- భూలోక అమృతంగా పేరొందిన తేనే ఎప్పటికీ పాడు కాదు.



- నత్తలు నెమ్మదిగా నడవడమే కాదు నెలల తరబడి నిద్రపోతాయి కూడా, సాధారణంగా 3 నెలల పాటు నిద్రపోతే.
- తోంటచేయి జాతి అని ఎవర్నైనా అనొచ్చా, అనొచ్చుండోయ్ అన్ని ధృవపు ఎలుగుబంట్లు ఎడంచేతి వాటమే!
- అమెరికన్ ఎయిర్‌లైన్స్ వారు తమ ఫస్ట్ క్లాస్ ప్రయాణీకులకు వడ్డించే సలాడ్స్‌లో ఒక్క ఆలివ్‌ను మినహాయించడం ద్వారా 1987లో 40,000 లను మిగిల్చారు. అబ్బా ఎంత పొదుపో.



- సీతాకోకచిలుకలు రుచిని ఎలా చూస్తాయో చెప్మా? మీరు ఊహించినట్టుకాదు! అవిపాదాలతోనే చూస్తాయ్.
- నాగరికత సంతరించుకున్న గత 4000 సంవత్సరాలలో, ఏ కొత్త జంతువును కూడా domesticate చెయ్యలేదు.



- సమస్త జీవకోటిలో గెంతలెని జంతువుంటుందా! ఉందండోయ్! అవే మన ఏనుగులు.
- ఎడమచేతితో మాత్రమే టైప్ చేసే పదాలలో "stewardesses" అతి పెద్దపదం.



- గమాక్సిన్ వంటి విషపదార్థాలను చీమలపై ప్రయోగిస్తే అవి కుడివైపుకి మాత్రమే పడి చస్తాయి.
- ఎలక్ట్రికల్ ఛైర్‌ను ఒక డెంటిస్ట్ కనిపెట్టాడు.
- మన గుండె పంపు చేసే రక్త పీడనం, దానిని 30 ఫీట్ల వరకు చిమ్మగలదు.



- ఏ వ్యాపారం చేసి ఎంత కూడబెట్టినా ఎలుకల్లా మాత్రం కాదు. రెండు ఎలుకలు 18 నెలలో ఒక మిలియన్ సంతతిని తయారు చేయగలవు.
- అన్ని ఖండాల యొక్క పేర్లు వాటి మొదటి అక్షరంతోనే ముగిస్తాయి.



- హెడ్ ఫోన్‌లను ఒక గంట చెవికి పెట్టుకుంటే చాలు చెవిలోని బాక్టీరియా 700 రెట్లు పెరిగిపోతుంది.
- అగ్గిపుల్లకంటే సిగరెట్ లైటర్ ముందు కనుగొనబడింది తెలుసా!

**– 'చిప్స్' డెస్క్**

# సరికొత్త వైర్‌లెస్ నెట్‌వర్క్ ఏంటెన్నా !

వైర్‌లెస్ ఇంటర్నెట్ ప్రొవైడర్లు, మొబైల్ ఫోన్ల కంపెనీలు దీర్ఘకాలికంగా వినియోగించే ఏంటెన్నాల స్థానంలో ఖర్చు కాని విధంగా రూపొందించబడిందే ఈ కాంటెన్నా. దీని ద్వారా 2.4 గిగాహెడ్జ్ ఐఎస్ఎమ్ బాండ్(802.11 బి+జి)లో సిగ్నల్స్‌ను పంపగలం మరియు స్వీకరించగలం కూడా. ఈ కాంటెన్నాను మీరు సొంతం చేసుకున్నారంటే మీ వైర్‌లెస్ నెట్‌వర్క్ రేంజ్‌ను పెంచుకోవడమేగాక మన పొరుగున ఉన్న ఇతర వైర్‌లెస్ నెట్‌వర్క్‌లకు కూడా కనెక్ట్ కావచ్చు.

ఈ కాంటెన్నాను ఉపయోగించడం చాలా తేలిక. వైర్‌లెస్ యాక్సెస్ పాయింట్‌కు, నెట్‌వర్క్ కార్డుకు, రూటర్‌కు లేదా బేస్ స్టేషన్‌లకు మీ కాంటెన్నాను కేవలం కనెక్ట్ చేయడమే.

**కాంటెన్నా విశేషాలు:**

కాంటెన్నాను తయారు చేసిన ఇంజనీర్లు కాన్ యొక్క పొడవు, వ్యాసము పటిష్టమైన సిగ్నల్స్ మరియు దూరం గరిష్టంగా అందుకునేలా ఏర్పాటు చేశారు. అంతేగాక దీనిని తేలికైన లోహంతో తయారుచేశారు. పరిశ్రమలో లభించే స్టాండర్డ్ కేబుల్స్ మరియు కనెక్టర్స్ ద్వారా మీ యొక్క సూపర్ కాంటెన్నాకు మీరు కనెక్ట్ కావచ్చును. ప్రాచుర్యంలో ఉన్న ఇతర వైర్‌లెస్ పరికరాలను దృష్టిలో పెట్టుకుని 24" ఆర్‌పిఎస్ఎమ్ఎ కేబుల్ మరియు ఆర్‌పిటిఎన్‌సి అడాప్టర్ ను దీనితో ఇంటెగ్రేడ్ చేయడం జరిగింది. అదనపు ప్రదేశాలలో కూడా అమర్చుకునేందుకు వీలుగా 7 అడుగుల పొడవుగల కేబుల్ కూడా దీనితో లభిస్తుంది. కెమెరాలకు మరియు ఇతర హార్డ్‌వేర్ పరికరాలకు అనుగుణంగా ఉండే విధంగా ఈ కాంటెన్నా యొక్క సాకెట్ సులభమైన రీతిలో రూపొందించబడింది. మీరు పొందేవాటిలో రెడ్ ప్లాస్టిక్ ప్రొటెక్షన్ లిడ్, ప్రొడక్ట్ ఇన్‌స్ట్రక్షన్స్‌తో పాటుగా ఒక మిని ట్రిపాడ్ (త్రీపిన్ ప్లగ్‌ను పోలిన) కూడా చేర్చబడింది.

**సూపర్ కాంటెన్నా బండిల్ :**

- డైరెక్షనల్ 2.4 గిగాహెడ్జ్ వైర్‌లెస్ నెట్‌వర్క్ బూస్టర్ ఏంటెన్నా.
- 802.11బి మరియు 802.11జి వైర్‌లెస్ నెట్‌వర్క్‌లకు కూడా వర్తించే విధంగా రూపొందించబడింది
- అత్యున్నతమైన నాణ్యతతో తేలికైనా లోహంతో తయారుచేయబడినది.
- గరిష్టమైన సిగ్నల్స్ మరియు దూరాన్ని అందుకునే విధమైన ప్రెసిసన్ ఇంజనీరింగ్ టెక్నాలజీ
- ప్రాచుర్యంలో ఉన్న ఇతర వైర్‌లెస్ పరికరాలను(లింక్సీస్, సిస్కో, డి-లింక్, నెట్‌గేర్, ఇంటెల్లినెట్, ఎస్ఎమ్‌సి, 3కామ్, బెల్కిన్..) దృష్టిలో పెట్టుకుని 24" ఆర్‌పిఎస్ఎమ్ఎ కేబుల్ మరియు ఆర్‌పిటిఎన్‌సి అడాప్టర్ ను దీనితో ఇంటెగ్రేడ్ చేయడం జరిగింది. పైన తెలిపిన వివరాలు మరియు స్పెషిఫికేషన్స్ మీరు పరిశీలిస్తే వేటికి సపోర్టు చేస్తున్నదీ మీకు తెలుస్తుంది.
- స్టాండర్డు కెమెరాలకు మరియు ఇతర హార్డ్‌వేర్ పరికరాలకు సులభమైన రీతిలో అమరే విధంగా దీనియొక్క సాకెట్ రూపొందించబడింది.
- నాణ్యమైన అల్యూమినియంతో రూపొందించబడిన పోర్టేబుల్ ట్రిపాడ్ దీనికి చేర్చబడింది. సులువుగా స్టోరేజి చేసుకునే నిమిత్తం దీనిని ఫోల్డ్ చేసుకోవచ్చును.
- కాన్ కొలతలు: 12" పొడవు
- ట్రిపాడ్ కొలతలు: 2"×4"
- తయారీదారు హామీ: 30 రోజులు




**– సురేంద్ర**